ఆంధ్రజ్యోతి
20
వికారాబాద్
ఆదివారం 7 జనవరి 2018



- ఉత్సాహంగా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీ
- రంగవల్లుల్లో ఉట్టిపడిన సంస్కృతి, సాంప్రదాయాలు..
- భారీగా పాల్గొన్న మహిళలు, యువతులు, విద్యార్థినులు
- ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మైనారిటీ విద్యార్థిని
- పటేల్ రవి శంకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బహుమతుల ప్రదానం

అవనిపై హరివిల్లు

తాండూరులో ముందే సంక్రాంతి శోభ

సంక్రాంతి కాంతులు ముందే వెదజల్లాయి. మగువల రంగవల్లులు ముత్యాల జల్లును మరిపించాయి. శనివారం తాండూరులో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్', టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సౌజన్యంతో పట్టణంలోని గంగోత్రి విద్యాలయం ప్రాంగణంలో పండుగ సందడి నెలకొన్నది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు తమ కళాప్రతిభను చాటుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. పోటీలను తిలకించేందుకు విద్యార్థులతో పాటు మహిళలు భారీగా వచ్చారు. సంక్రాంతి పండుగ విశిష్టతతో వేసిన ముగ్గు చూపరుల దృష్టిని కట్టిపడేసింది.


ఉమ 1st


2nd మంజుల


3rd సుజాత



వివరాలు,7,11లో..

నేలపాలు!



ధర లేక టమాటాను రోడ్డు పక్కన పారబోసిన రైతు

ఒక్కసారిగా పడిపోయిన ధర

పెట్టుబడులు కూడా రాని వైనం

టమాట ధర ఒక్కసారిగా తగ్గిపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రస్తుతం పెట్టుబడుల మాట దేవుడెరుగు కాని కనీసం కూలి డబ్బు, రవాణా చార్జీలు కూడా వచ్చే పరిస్థితులు కన్పించడం లేదు. ఖరీఫ్ సీజన్‌లో టమాట ధర భారీగా పలకడంతో రైతులు పాటి పొలంలో టమాట సాగు చేశారు. అయితే పంట చేతికొచ్చే సమయానికి ధర తగ్గడంతో పెట్టుబడులు కూడా చేతికి అందక అప్పుల్లో కూరుకుపోయే దుస్థితి ఏర్పడింది. మైలార్‌దేవరంపల్లి గ్రామానికి చెందిన రైతు వెంకట్‌రెడ్డి తనకున్న మూడెకరాల పొలంలో టమాట సాగు చేశాడు. హైదరాబాద్ మార్కెట్‌కు 170 బాక్సుల టమాటాలు తీసుకెళ్లగా ధర లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగాడు. మార్గమధ్యలో మండల కేంద్రానికి సమీపంలోని (పెట్రోల్ బంక్) లింగంపల్లి చౌరస్తా వద్ద రోడ్డు పక్కన వాటిని పారబోసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. - ధారూరు

రూ.400 కోట్లతో డబుల్‌రోడ్డు నిర్మాణాలు

- ఆర్టీసీని లాభాల్లో నడిపించేందుకు కొత్తగా వెయ్యి బస్సుల కొనుగోలు
- రాష్ట్రంలోని 97 డిపోల్లో నిత్యం 93 లక్షల మంది ప్రయాణం
- జిల్లాల్లో రూ.560 కోట్లతో మిషన్‌కాకతీయ పనులు
- సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

20లో



ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉద్యోగాల భర్తీ

జ్యోత్స్న, వికారాబాద్ జిల్లా శిశు సంక్షేమాధికారి



వికారాబాద్ అర్బన్ : జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 101 టీచర్, ఆయాల పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కొత్త జిల్లా యూనిట్‌గా అంగన్‌వాడీ టీచర్, ఆయాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేశాం. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేతనాలు పెరగడంతో ఈ పోస్టు లకు బాగా డిమాండ్ పెరిగింది. రోస్టర్ పాయింట్ల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాము. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో రోస్టర్, మెరిట్ ప్రకారం ఖాళీలను భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశాము. జిల్లాలో కొడంగల్, మర్పల్లి, తాండూరు, వికారాబాద్, పరిగి ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1107 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 969 మెయిన్ కేంద్రాలు కాగా, 138 మినీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 6 నెలల నుంచి ఏడాది వయస్సు ఉన్న చిన్నారులు 9115 మంది ఉండగా, ఏడాది నుంచి మూడేళ లోపు వయస్సు కలిగిన వారు 28,638 మంది ఉన్నారు. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు ఉన్న చిన్నారులు 26,283 మంది ఉన్నారు. వీరితో పాటు బాలింతలు, గర్భిణులు వస్తారు. జిల్లాలో మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 101 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో 20 టీచర్, 64 సహాయకుల (ఆయాలు) పోస్టులు ఖాళీగా ఉండగా, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 17 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు నెల వేతనం రూ.7 వేల నుంచి రూ.10,500లకు పెంచగా, ఆయాలకు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచింది. పాలు, పౌష్టికాహారం, గుడ్ల సరఫరా బాధ్యత కూడా వీరిపైనే ఉంచడం జరిగింది. గతంలో ఆయా ఉద్యోగానికి కనీసం 6వ తరగతి చదివితే సరిపోయేది. అయితే ఈసారి ఆయా కనీస విద్యార్హత 10వ తరగతిగా నిర్ణయించాము. టీచర్ ఉద్యోగానికి గతంలో ఉన్న మాదిరిగానే 10వ తరగతి విద్యార్హత ఉంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు తమ విద్యార్హత, కులం, నివాసం తదితర సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 11న వాటిని మేము సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తాము. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటవుతుంది. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఏర్పాటయ్యే ఈ కమిటీలో నేను కన్వీనర్‌గా, జిల్లా వైద్యాధికారి, ఆర్డీవో సభ్యులుగా కొనసాగనున్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ఆయా సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులతో భర్తీ చేయాల్సి ఉంటుంది. మిగిలిన ఖాళీలను రిజర్వేషన్ ప్రక్రియను అనుసరించి కొత్త జిల్లా యూనిట్‌గా రోస్టర్ పాయింట్ల ప్రకారం కేటాయించేలా చర్యలు చేపడుతున్నారు. పదవ తరగతిలో వచ్చిన మార్కులకు 80 మార్కులు, వితంతువు అయితే అదనంగా మరో 5 మార్కులు, అనాథలైతే 10 మార్కులు, ప్రత్యేక అవసరాలు కలిగిన అభ్యర్థులకు 5 మార్కులు అదనంగా కలిపి ఎంపిక చేస్తారు. ఇదిలాఉంటే, తమ ఉద్యోగాలకు చాలా కాలంగా గైర్హాజరవుతున్న టీచర్లు, ఆయాలను తొలగించేందుకు నిర్ణయించాం. ఆన్‌లైన్ విధానం అయినప్పటి నుంచి గైర్హాజరైన అంగన్‌వాడీలకు వేతనాలు ఇవ్వడం లేదు. అలాంటి వారు జిల్లాలో 15 మంది వరకు ఉన్నారు. వారికి నోటీసులు ఇచ్చి రెండు నోటిఫికేషన్ వేసే ఆలోచనలో ఉన్నాం.

మహిళ



తోటి మహిళలతో చర్చిస్తున్న నాగలక్ష్మి

జూట్ బ్యాగ్‌ల తయారీలో రాణిస్తున్న మహిళ

» ఉన్నత చదువులు చదివి స్వయం ఉపాధిపై దృష్టి
» పలువురికి ఉపాధి కల్పించడమే లక్ష్యం



నాగలక్ష్మి తయారు చేసిన జూట్ బ్యాగులు

కీసర : ఉన్నత చదువులు చదివిన ఓ మహిళ స్వయం ఉపాధిపై దృష్టి సారించి పలువురికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. అందరిలా మహిళా సంఘాల నుంచి, బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకొని వ్యాపారం చేయకుండా భర్త సహకారంతో తన బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూట్‌బ్యాగ్‌లను తయారు చేస్తోంది ఓ మహిళ. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన వలప్పు నాగలక్ష్మి బీఏలో డిగ్రీ పట్టా పొందింది. డిగ్రీ పట్టా పొందిన నాగలక్ష్మి ప్రైవేట్ రంగంలో పలు ఉద్యోగాలు చేసింది. ఉద్యోగాలు చేసినా సంతృప్తి చెందని నాగలక్ష్మి మీడియా రంగంలో రాణించాలని దూరదర్శన్ కేంద్రం విధులు నిర్వహించింది. అయినా సంతృప్తి చెందని నాగలక్ష్మికి సొంత వ్యాపారం చేయాలనే ఆలోచన మొదలైంది. ఆలోచన వచ్చిందే అదునుగా భర్త శ్రీధర్‌రావుకు వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచనను తెలియజేసింది. దీంతో పలువురి సూచనల మేరకు పర్యావరణ పరిరక్షణకు జూట్‌బ్యాగ్‌లు తయారు చేసి మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎదగాలనుకుంది. ఈమేరకు సమీప దమ్మాయిగూడ గ్రామంలో రెండు నెలల పాటు జూట్‌బ్యాగ్ తయారీలో శిక్షణ తీసుకున్న నాగలక్ష్మి నాగారంలో గత సంవత్సరం నవంబర్‌లో మూడు లక్షల పెట్టుబడితో సొంత తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ప్రారంభించిన ఆనతి కాలంలోనే చక్కటి నాణ్యతతో కూడిన బ్యాగ్‌లు తయారు చేసి వినియోగదారుల మన్ననలు పొందింది. దీంతో వ్యాపారం రాణించింది. వ్యాపారం సాఫీగా సాగుతుండటంతో పదిమంది నిరుపేద మహిళలకు ఆమె వ్యాపార కేంద్రంలో జూట్‌బ్యాగ్‌ల తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ తీసుకున్న మహిళలు నాగలక్ష్మి కేంద్రంలోనే పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. కాగా ఇటీవల కాలం లో మహిళా సంఘాలు రుణాలు సమకూర్చి పలువురు మహిళలకు ఇలాంటి జూట్‌బ్యాగ్‌ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుండటంతో సమాజంలో పోటీ పెరిగింది. దీంతో కొద్దిగా సమస్యలు తలెత్తినా కుంగిపోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటు వాట్సప్, ఫేస్‌బుక్‌లో తోటి స్నేహితులతో, భర్త ప్రోత్సాహంతో మార్కెటింగ్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా వినియోగదారులు అధికంగా ఉండే షాపులను ఎంచుకొని షాపు యజమానుల వద్దకు వెళ్ళి తనదైన రీతిలో మార్కెటింగ్ చేస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాగలక్ష్మి నిలదొక్కుకుంటు పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇదిలాఉండగా తన సొంత డబ్బుతో వ్యాపారం ప్రారంభించిన నాగలక్ష్మికి ప్రభుత్వం తగిన సహకారం అందించినట్లయితే రానున్న రోజుల్లో పెద్ద జూట్‌బ్యాగ్ పరిశ్రమను నెలకొల్పేందుకు కృషి చేస్తుంది. దీంతోపాటు వందమందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమంటూ జూట్‌బ్యాగ్ తయారీ వ్యాపారంలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది నాగలక్ష్మి.



మహిళలకు శిక్షణ ఇస్తూ...



బ్యాగులు తయారు చేస్తున్న మహిళలు

పదిమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం..



స్వయం ఉపాధిలో రాణిస్తూ పదిమందికి ఆసరాగా నిలవడమే లక్ష్యంగా వ్యాపారంలో ముందుకు సాగుతున్నాను. సమాజంలో జూట్‌బ్యాగ్ వ్యాపారంలో పోటీతత్వం ఉన్న భర్త శ్రీధర్‌రావు సహకారంతో మార్కెటింగ్ చేసుకుంటు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాను. ఉన్నత చదువులు చదివిన మాలాంటి మహిళలకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తే తయారీ కేంద్రాన్ని పరిశ్రమగా మలిచి వందమందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నాను.

-నాగలక్ష్మి (ఫైల్)

భక్తి

భక్తుల పూజలందుకుంటున్న సాయిబాబా

యాచారం : రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గేటు సమీపంలో పంట పొలాల మధ్య కొలువైన శ్రీ షిరిడీ సాయిబాబా భక్తులు కోరిన కోరికలు తీరుస్తున్నారు. ఆలయంలో ప్రతి గురువారం యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల నుంచి భక్తులు వచ్చి స్వామి వారికి సేవలు చేస్తుంటారు. ఆలయ పూజారి రాఘవేంద్రశర్మ ప్రతిరోజు ఆలయం వద్దే ఉండి పూజలు చేస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామి వారికి పూజలు చేయడంతో పాటు చిన్నారులకు నామకరణం తదితర కార్యక్రమాలు చేస్తుంటారు. కొంతమంది భక్తులకు అన్నదానం కూడా చేయడం జరుగుతుంది. స్వామి వారికి ఒకవైపున ఉన్న వినాయకుడు కూడా భక్తుల పూజలందుకుంటున్నారు. ఆలయానికి ఒకవైపు శంకరుడు వెలిశాడు. షిరిడీ సాయిబాబా స్వామి వారికి పూజల అనంతరం పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మామిడితోట ఉండడంతో వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.



ఉద్యోగపర్వం

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

» రాజు, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు



షాద్‌నగర్‌రూరల్: మహిళలు ఎక్కువ మంది పనిచేసే పరిశ్రమల వద్ద అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా చిన్న పిల్లల సంరక్షణ కోసం పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు ఆయాలను కేటాయించాలి. అంతేకాకుండా ఖచ్చితంగా 8 గంటల పని వేళలను అమలుచేయాలి. మహిళలతో పగలు మాత్రమే పనులు చేయించుకోవాలి. మధ్యలో గంట విశ్రాంతి ఇవ్వాలి. పనిచేసే ప్రదేశంలో మహిళల కోసం ప్రత్యేకంగా బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు నిర్మించాలి. సేఫ్టీ పరికరాలు, మాస్కులు, గ్లౌజ్‌లు, హెల్మెట్‌తో పాటు డ్రస్ కోడ్‌ను అమలు చేయాలి. అంతేకాకుండా ప్రథమ చికిత్స, వైద్యసేవలను అందుబాటులో ఉంచాలి. పనిచేసే చోటు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలి. స్త్రీ, పురుషులకు వ్యత్యాసం చూపకుండా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. తేడాలు చూపడం సరైన విధానం కాదు.

మైనర్‌ను పెళ్లి చేసుకున్న యువకుడు

» కొడంగల్‌లో పట్టుకున్న పోలీసులు..

అనంతగిరి: మైనర్‌తో పారిపోయి పెళ్లి చేసుకున్న విషయంలో పలువురిపై కేసు నమోదైన సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామానికి చెందిన జెట్నె శ్రీకాంత్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఉండేవాడు. అదే గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి బాలికతో గత నెల 13న పారిపోయి యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నాడు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుని ఫోన్ సిగ్నల్ ఆధారంగా వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్ ప్రాంతంలో ఉన్నట్టు సమాచారం తెలుసుకుని శనివారం నిందితున్ని, బాలికను పట్టుకున్నారు. గత సంవత్సరం ఇదే మైనర్ బాలికతో నిందితుడు శ్రీకాంత్ పారిపోగా కేసు నమోదైంది. బెయిల్‌పై బయటకు వచ్చిన శ్రీకాంత్ మళ్లీ అదే బాలికతో పారిపోవడం ఇది రెండవ సారి. కాగా బాలికతో పారిపోయేందుకు సహకరించి, వారికి ఆశ్రయం ఇచ్చిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలికను చైల్డ్‌లైన్ ద్వార స్టేట్ హోంకు తరలించారు.

హన్మాపూర్ సర్పంచ్ అరెస్టు

» కాంగ్రెస్ నేత రవీందర్‌రెడ్డి బెయిల్‌పై విడుదల
» న్యాయ పోరాటం చేస్తామన్న కాంగ్రెస్ నేతలు
» రవీందర్‌రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నేత రమేష్


నర్సింహులు అరెస్టు చేస్తున్న పోలీసులు

తాండూరు: తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఒకరు బెయిల్‌పై విడుదల కాగా మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం తాండూరులో ఈ రెండు సంఘటనలు జరిగాయి. పెద్దేముల్ మండలం హన్మాపూర్ సర్పంచ్ లొంక నర్సింహులును పోలీసులు అరెస్టు చేశారు. నవంబర్‌లో ఒక ప్రేమజంట వ్యవహారంలో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న అశోక్ విషయంలో కాంగ్రెస్ సర్పంచ్ లొంక నర్సింహులుపై కేసు నమోదు చేసిన విషయం విధితమే. నర్సింహులుతోపాటు రాములును కూడా అదుపులోకి తీసుకున్నారు. యాలాల మండల కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి పరిగి సబ్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. 36 రోజులుగా పరిగి సబ్ జైల్‌లో ఉన్న రవీందర్‌రెడ్డికి శుక్రవారం బెయిల్ లభించింది. శనివారం కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎం.రమేష్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ నేతలకు, శ్రేణులకు అండగా ఉంటామని, టీఆర్‌ఎస్ వేధింపులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. 2019లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఎవరూ కూడా అధైర్య పడవద్దని చెప్పారు. అక్రమ కేసులు బనాయించి హన్మాపూర్ సర్పంచ్ లొంక నర్సింహులు డీఎస్పీ కార్యాలయంలో లొంగిపోతే అరెస్టు చేశామని పోలీసులు చెప్పడం విడ్డూరమని కాంగ్రెస్ నేతలు ధారాసింగ్, విష్ణువర్దన్‌రెడ్డి అన్నారు.

'పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి'


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో హరిశ్చందర్

కులకచర్ల: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పరిశీలకులు, దోమ ఎంఈవో హరిశ్చందర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల, బండవెల్కిచర్ల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. సబ్జెక్ట్‌ల వారిగా ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అనంతరం సబ్జెక్ట్‌ల వారిగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. సబ్జెక్ట్‌ల వారిగా విద్యార్థులకు రోజువారి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పరిగి నం.2 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాల్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుప్పలు తెప్పలుగా..

అంగన్‌వాడీలో కొలువులకు
అధికంగా దరఖాస్తులు
287 పోస్టులు... 5277 దరఖాస్తులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)
అంగన్‌వాడీలో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి నిరుద్యోగ మహిళల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చిపడ్డాయి. అంగన్‌వాడీలో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి 2017 డిసెంబర్ 24న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 6 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 287 పోస్టులకు 5277 దరఖాస్తులు వచ్చాయి. అందులో 62 అంగన్‌వాడీ పోస్టులకు 3461 దరఖాస్తులు వచ్చాయి. అలాగే 171 ఆయా పోస్టులకు 807 దరఖాస్తులు వచ్చాయి. 54 మినీ అంగన్‌వాడీ పోస్టులకు 959 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. మెయిన్ అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు అత్యధికంగా దరఖాస్తులు హయత్‌నగర్‌లో ప్రాజెక్టు పరిధిలో వచ్చాయి. కేవలం 7 పోస్టులకు 1149 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక పోస్టుకు 164 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 4 మినీ అంగన్‌వాడీ పోస్టులకు 242 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఇబ్రహీంపట్నంలో ఒకే ఒక్క పోస్టుకు 49 దరఖాస్తులు రావడం గమనార్హం. పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయంటే జిల్లాలో నిరుద్యోగ సమస్య ఏ మేరకు ఉందో వచ్చిన దరఖాస్తులను చూస్తే అర్థమవుతోంది.

చిన్న ఉద్యోగానికి బీటెక్, పీజీ, బీఈడీ చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన మహిళలు ఖాళీగా ఉంటున్నారు. ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు. చదువులకు తగిన ఉద్యోగాలు లభించని కారణంగా అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. వేతనం తక్కువైనప్పటికీ ప్రభుత్వం ఉద్యోగం కావడంతో.. అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు. స్థానికంగా ఉద్యోగం లభిస్తుండడంతో ఆసక్తి చూపుతున్నారు. టీచర్లు ఆయా పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణతగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పదో తరగతి నుంచి మొదలుకొని పీజీ చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు.

అంగన్‌వాడీ పోస్టులు, వచ్చిన దరఖాస్తులివే..

ప్రాజెక్టు	పోస్టులు	వచ్చిన దరఖాస్తులు	అంగన్‌వాడీ టీచర్లు	వచ్చిన దరఖాస్తులు	మినీఅంగన్‌వాడీ టీచర్లు	వచ్చిన దరఖాస్తులు
అమనగల్లు	13	92	8	302	24	240
చేవెళ్ల	28	109	8	294	6	60
హయత్‌నగర్	26	183	7	1149	4	242
ఇబ్రహీంపట్నం	7	79	1	49	2	134
మహేశ్వరం	23	98	15	527	5	106
శేరిలింగంపల్లి	38	124	16	841	2	45
షాద్‌నగర్	36	122	7	299	11	132
మొత్తం	171	807	62	3461	54	959

షాద్‌నగర్‌లో నేడు 'ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీలు

● శివదత్తా గార్డెన్స్‌లో ఏర్పాట్లు పూర్తి


ఏర్పాట్లు చేస్తున్న 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది

షాద్‌నగర్‌టౌన్: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ముత్యాల ముగ్గుల పోటీలను ఆదివారం స్థానిక శివదత్తా గార్డెన్స్‌లో ఉదయం 9.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రజ్యోతి దినపత్రిక పీసీ ఇన్‌ఛార్జి ఎల్. మోహన్ రెడ్డి తెలిపారు. జెమిని టీ, టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు, అమృతరత్నల సౌజన్యంతో పట్టణానికి చెందిన స్పాన్సర్లు పాతూరి వెంకట్రావు, వీర్లపల్లి శంకర్, స్థల దాత పలబట్ల బాల్‌రాజ్‌గుప్త సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో విద్యార్థినులు, మహిళలే పాల్గొనాలని, రంగులు తదితర వస్తువులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ముగ్గు వేయడానికి 2 గంటల సమయం కేటాయిస్తారని, చుక్కల ముగ్గులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తారని వివరించారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు, మరో ఐదు గురికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున కన్సొలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనేవారు విధిగా ఉదయం 8.30 గంటల వరకు వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

నిరుద్యోగ సమస్యలపై బీజేపీ పోరాటం

● తెలంగాణ విమోచన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని బీజేపీ తెలంగాణా విమోచన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను తెలపాలని సూచించారు. అలాగే పట్టణ సమస్యలు, రైతుల సమస్యలపై పోరాటం చేస్తూనే వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పార్టీ తాలూకా అధ్యక్షుడు దేపల్లి అశోక్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ నాయకులు అమడాపురం నర్సింహగౌడ్, నందిగామ వెంకటేష్, వెంకటేష్‌గుప్త, ఇస్నాతి శ్రీనివాస్, శివారెడ్డి, శ్రీను, హరీష్, హన్మంతు, లక్ష్మయ్యగౌడ్, మాణిక్యం, విష్ణు, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి వాలీబాల్ టోర్నీ

ఆమనగల్లు: వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈనెల 11 నుంచి 13 వరకు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బీజేవైం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలకంఠ పాండు తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్కెపల్లిలో 'స్వచ్ఛభారత్'


పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

పూడూరు: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. శనివారం పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలో మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. హరితహారం కింద నాటిని మొక్కల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాతిమా మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్య, కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నియామకం

శంషాబాద్‌రూరల్: రాష్ట్ర మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా ఎం. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా లెల్లెల బాలకృష్ణ, ఆఫీస్ బేరర్సగా నీలం శీను, మోహన్, రమేష్, శేఖర్‌గౌడ్, శంకర్, నర్సింహ, లలిత, వర్మ, చందు, శ్రీరాములు ను ఎన్నికున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మత్యకార, కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పరిగి

పేదలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పూడూరు : షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పేదలకు వరంలాంటిదని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ అన్నారు. శనివారం పరిగిలో జరిగిన ఓ కార్యక్రమంలో పూడూరు మండలానికి చెందిన పలువురికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధిపొందాలని సూచించారు.

ఐలాబాద్‌తండా పంచాయతీగా ఏర్పాటయ్యేనా.?!



ఐలాబాద్ తండా

దోమ : మండల పరిధిలోని ఐలాబాద్ తండా, గోవింద్‌బుద్య తండాలు ప్రత్యేక గ్రామపంచాయతీ లుగా మారేనా..! అనేది తండా వాసుల్లో చర్చనీయంశంగా మారింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రెండు తండాల జనాభా కలిపి 448గా అప్పటి సర్వేలో తేలింది. ప్రస్తుత సర్వే ప్రకారం రెండు తండాల్లో కలిసి 900కు పైగా జనాభా ఉన్నా అధికారుల లెక్కల్లో మాత్రం 485గా ఉన్నట్లు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచా రం అందించారు. తప్పుడు సమాచారంతో 500 జనాభా ఉన్న ప్రతి తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తిస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ తండాలపై అధికారికంగా స్పష్టమైన ఆదేశాలు లేకపోయినా తండాల వాసులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత జనాభా ప్రకారం అధికారులు గుర్తిస్తే ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడే అవకాశం ఉంది. దోమ మండలంలో ప్రస్తుతం 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నూతనంగా పోతిరెడ్డిపల్లి, తిమ్మాయిపల్లి, లింగన్‌పల్లి, కొండాయపల్లి, కొత్తపల్లి, మోత్కూర్ తండా, పలుగుతండా, గంజిపల్లి మరికొన్ని తండాలతో కలిసి 11 గ్రామ పంచాయతీలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు అందించారు. జనాభా ఉన్న ఐలాబాద్ తండా ప్రత్యేక గ్రామ పంచాయతీ అవుతుందా..? కాదా..? అనే ప్రజలు చర్చించుకుంటున్నారు. అనుబంధ గ్రామ పంచాయతీలకు, అనుబంధ తండాలపై ప్రజా ప్రతినిధులకుగానీ, అధికారులకుగానీ అభివృద్ధిలో చిన్న చూపు చూపిస్తున్నారనే విమర్శలు ఉన్నారు. అనుబంధ గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అనుబంధ తండాలు, గ్రామాలను గుర్తించి ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తేనే న్యాయం జరుగుతుందని తండా ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెనుకబడిన తండాలను దృష్టి లో పెట్టుకుని ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించేలా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చూడాలని ఐలాబాద్‌తండా ప్రజలుకోరుతున్నారు.



పరిగి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కొత్త కలెక్టర్

పరిగి : జిల్లా కొత్త కలెక్టర్ సయ్యద్ ఓమర్ జలీల్ శనివారం పరిగి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రెవెన్యూ పరమైన సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులకు స్పందించి, సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట వికారాబాద్ ఆర్డీవో విశ్వనాథం, తహసీల్దార్ అబిద్‌అలీ ఉన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆంజనేయులు



కేపీఆర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న ఆంజనేయులు

పరిగి : బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా డి.ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించి పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

'కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి'

పరిగి : పరిగి తాలుకాలోని దాదాపూర్, కులకచర్లలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆర్.ఆంజనేయులు రాష్ట్ర రవాణశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఛైర్మన్ వినతిపై మంత్రి స్పందించారు. దాదాపూర్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి హామీపై ఛైర్మన్ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల అభివృద్ధిలో ఎస్ఎంసీలదే కీలకపాత్ర

ఎంఈవో అంజిలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో అంజిలయ్య

పరిగి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీల బాధ్యత కీలకమని ఎంఈవో కె.అంజిలయ్య అన్నారు. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో పాఠశాల యాజమాన్య కమిటీల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల ఎస్ఎంసీ సమావేశాలు నిర్వహించి పాఠశాల పనితీరుపై చర్చించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు సరిగ్గా బోధిస్తున్నారా...లేదా పరిశీలిస్తుండాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి అభివృద్ధికి సహకారించాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు ఇ.వెంకట్, ఆర్.వేణు కుమార్, హెచ్‌ఎంలు, ఛైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

'మహబూబ్‌నగర్‌కు బస్సు నడిపించాలి'

కులకచర్ల : మండల పరిధిలోని చౌడాపూర్, మరికల్ మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్సు నడిపించాలని శనివారం ఆర్టీసీ ఆర్ఎంను టీఆర్ఎస్ నాయకులు కోరారు. పరిగిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనడానకి వచ్చిన ఆర్ఎం యాదగిరిని స్థానిక టీఆర్ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, శివకుమార్, నర్సింహులు, ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్ కలిశారు. మండల పరిధిలోని మరికల్, కొత్తపల్లి, మక్తవెంకటాపూర్, చౌడాపూర్ గ్రామాల ప్రజలు మహబూబ్‌నగర్ వెళ్లేందుకు అనువుగా పరిగి నుంచి బస్సు నడిపించాలని కోరినట్లు తెలిపారు. గతంలో ఈ రూట్‌లో మూడు ట్రిప్పులు బస్సు తిరిగేదనీ, ఇప్పుడు పూర్తిగా నిలిపివేశారని, బస్సు నడిపించాలని కోరినట్లు తెలిపారు. మరికల్ రూట్‌లో మహబూబ్‌నగర్ బస్సు నడిపించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్ఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

పూడూరు : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీఆర్ఎస్ నాయకులు అశోక్, నర్సింహులు అన్నారు. శనివారం పూడూరు మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు సర్పంచ్ అనిత తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి'



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో తారిక్ అన్వర్

కులకచర్ల : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీవో సయ్యద్ తారిక్ అన్వర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీకి వెళ్లి రికార్డులు పరిశీలించారు. బండవెల్కిచర్లలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. సర్పంచ్ రామలింగం, పంచాయతీ కార్యదర్శి సిద్దులతో మాట్లాడారు. అనంతరం బొంరెడ్డిపల్లిలో వ్యక్తిగత మరుగు దొడ్లను పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి సంబంధిత ధృవపత్రాలు తీసుకోనందుకు పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్యలకు మెమో జారీ చేశారు.

మరికల్‌లో 20వ రోజుకు చేరిన ఆందోళనలు..

కులకచర్ల: మరికల్‌ను వికారాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ గ్రామస్థులు చేపట్టిన ఆందోళన శనివారం 20వ రోజుకు చేరింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా మండల పరిధిలో నుంచి ఐదు గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలంలో విలీనమయ్యాయి.గతంలో మాదిరిగానే వికారాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని మరికల్, కొత్తపల్లి, కల్మన్‌కాల్వ, మల్కాపూర్ గ్రామాల ప్రజలు జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వికరాబాద్ జిల్లాలో కొనసాగేవరకు ఆందోళన కొనసాగిస్తామని వారు చెప్పారు.

టీజీయూఎస్ క్యాలెండర్ విడుదల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో తారిక్ అన్వర్

కులకచర్ల : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం(టీజీయూఎస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తారిక్ అన్వర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజప్ప, నాగరాజు, ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, టీజీయూఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సూర్యానాయక్, శివాజీ, ఉపాధ్యాయులు తిమ్మ్యానాయక్, ప్రభు, దేవి తదితరులు పాల్గొన్నారు.

'వంద శాతం ఫలితాలు సాధించాలి'



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో హరిశ్చందర్

దోమ : వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈవో హరిశ్చందర్ అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి మౌలిక వసతుల కల్పన, త్రీఆర్స్, సమగ్ర మూల్యాంకనం, మధ్యాహ్న భోజనం తదితర వాటిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రీఆర్స్ విధానంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమగ్ర మూల్యాంక విధానం ద్వారా పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. దానికి అనుగుణంగా విద్యా బోధన అందించి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్

ఘనంగా ధనుర్మాసం ప్రత్యేక పూజలు



కొడంగల్‌రూరల్: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. తెల్లవారు జామున సుప్రభాతంతో ప్రారంభమైన పూజలు శ్రీవేంకటేశ్వరస్వామికి అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

జోరుగా యాసంగి సాగు



బొంరాస్‌పేట్‌లో ట్రాక్టర్‌తో కరిగెట్టు చేస్తున్న రైతులు

బొంరాస్‌పేట్: యాసంగి సాగుకు రైతులు ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు. అనుకున్న మేర కాకపోయినా బోర్లలోకి నీరు వచ్చి చేరడంతో రైతులు వరి నాట్లకు సిద్ధమయ్యారు. మండల కేంద్రం బొంరాస్‌పేట్ పెద్ద చెరువులోకి సగం నీరు రావడంతో దాదాపు 200 ఎకరాల ఆయకట్టు సాగుకు రైతులు సమాయత్తమయ్యారు. మండల పరిధిలోని మెట్లకుంట, బురాన్‌పూర్‌తో పాటు దుద్యాల చెరువుల్లోకి నీరు వచ్చి చేరడంతో జోరుగా కరిగేట పనులు కొనసాగుతున్నాయి. బోర్ల కింద సైతం ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం 3,124 ఎకరాల్లో 2017-18 సంవత్సరానికి రబీలో వరి సాగును చేపట్టినట్లు సమాచారం.

ఎండిపోతున్న బోర్లు ఆందోళనలో అన్నదాతలు

ఆందోళనకు గురి చేస్తున్న బోర్లు

రైతులు ఎంతో ఉత్సాహంతో వరి నాట్లకు సిద్ధమైనా బోర్లలో నీరు మాత్రం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. ఇటీవల వేరుశనగ సాగు చేసిన రైతులు బోర్లలో నీరు ఇంకిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ఏప్రిల్ నెల వరకు బోర్లు సహకరిస్తే రైతుల సంతోషానికి అవధులు ఉండవని చెప్పవచ్చును.

నీరు ఇంకిపోయింది



ఈ సారి చెలక పొలాల్లో ఇప్పటికే బోర్లలో నీరు ఇంకిపోయింది. తరి పొలాల్లోని బోరు బావుల్లో నీరు కాస్త ఆశాజనకంగా ఉంది. నాలుగు నెలల పాటు బోర్లలో నీరు ఉంటే పంటల సాగు బాగుంటుంది.

- దామ్లనాయక్, మద్దిమడుగుతండా

'దళితులపై దాడులు సరికాదు'



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

కొడంగల్‌రూరల్: దళితులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి, టీమాస్, సీఐటీయూ, ఎంఐఎం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు.

వెంకటప్పకు న్యాయం చేయాలి

నియోజకవర్గ పరిధిలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన మహేశ్వరం వెంకటప్పకు చెందిన అనువంశిక భూమిని అక్రమంగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అధికారులపై వత్తిడి తీసుకువచ్చి భూ రికార్డులను తారుమారు చేశారన్నారు. అధికారులను అడ్డుపెట్టుకుని ఈభూమిలో సాగు చేసిన కంది పంటను నష్టానికి గురి చేశారన్నారు. మహేశ్వరం వెంకటప్పకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి..

పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన మందకృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసనలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష్యపూరితంగానే మందకృష్ణ అరెస్టు చేసిందని ఆరోపించారు. నిరసనలో వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు బుస్స చంద్రయ్య, వెంకటేశ్వర్లు, కె.చంద్రయ్య, లక్ష్మయ్య, భవనప్ప, కృష్ణంరాజు, ఎస్‌బీ.గుల్షన్, షేక్‌ఖాలీద్, ముర్తజ, ముస్తాక్, నర్సిములు, లక్ష్మప్ప, మహిమూద్, కరుణాకర్, వెంకట్ నరేందర్, భీమరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన విద్యార్థులు

కొడంగల్‌రూరల్: విద్యార్థులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సందర్శనతో పనితీరు తదితర అంశాలపై తెలుసుకున్నారు. శనివారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, పోస్టాఫీస్ తదితర కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టు మాస్టర్ విద్యార్థులకు కార్యాలయ సిబ్బంది విధులు, పనితీరు వేళలు వివరించగా ప్రభుత్వాసుపత్రిలో మందులు, వైద్య సేవలు తదితర అంశాలపై వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ బాల్‌రాంనాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల పనితీరు తదితర అంశాలపై ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు.



విద్యార్థులకు వివరిస్తున్న పోస్టుమాస్టార్



ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థులు

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



కేజీబీవీలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

బొంరాస్‌పేట్: మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక పర్యవేక్షించారు. కలెక్టర్‌గా సీత, డీఈవోగా అనసూయ, జీసీడీవోగా శిరీష, ఎంఈవోగా గంగ, ఉపాధ్యాయులుగా స్వాతి తదితరులు వ్యవహరించారు.

విహారయాత్రలో విద్యార్థులు



గోల్కొండ కోట సందర్శనలో విద్యార్థులు

బొంరాస్‌పేట్: మండల పరిధిలోని రేగడిమైలారం ఉన్నత పాఠశాల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లారు. శనివారం పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. గోల్కొండ కోట చరిత్ర తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అద్భుత నిర్మాణాలను ఒక్కొక్కటిగా వీక్షించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్ తెలిపారు. విహార యాత్రలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశంతో పాటు విద్యార్థులు ఉన్నారు.

వికలాంగులకు రాయితీ బస్‌పాస్‌లు



దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

బొంరాస్‌పేట్: వికలాంగులకు వారం రోజుల్లో రాయితీపై బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఆర్టీసీ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో వికలాంగుల నుంచి బస్‌పాస్‌ల కోసం దరఖాస్తులను స్వీకరించారు. వారం రోజుల్లో దరఖాస్తులు చేసుకున్న వారందరిని పరిశీలించి బస్‌పాస్‌లను జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వికలాంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

మూలిక మొక్కలు నాటిన అధికారులు



బొంరాస్‌పేట్: ప్రకృతి సంపద, వనమూలికలను రక్షించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు అన్నారు. శనివారం బొంరాస్‌పేట్ ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రకృతిలో సహజంగా లభించే వైద్యానికి అవసరపడే మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యులు రవీందర్‌యాదవ్, కొండల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్

నక్షదారి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవాబుపేట : నవాబుపేట మండల కేంద్రంలోని తిమ్మారెడ్డిపల్లి నుంచి మీనపల్లి కలాన్‌కు వెళ్లే నక్ష దారిని కబ్జా చేశారని తిమ్మారెడ్డిపల్లి గ్రామస్థులు సామ వెంకట్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటయ్యలు శనివారం మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దారిని కబ్జా చేశారని దీంతో రైతులు పొలాలకు ట్రాక్టర్లు ఎడ్లబండ్లపై వెళ్లేందుకు కూరగాయలు, ధాన్యం, ఎరువులు తీసుకువెళ్లేందుకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యావలంటీర్ల వేతనాలు పెంచాలి

- ఆశ్రమ పాఠశాలల బోధకులపై చిన్నచూపు
- చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ

మర్పల్లి : అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నా ప్రభుత్వానికి తమపై చిన్న చూపు తగదని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో పనిచేసే విద్యావలంటీర్లు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న విద్యావలంటీర్లకు రూ.12వేలు చెల్లిస్తున్నా ప్రభుత్వం తమకు మాత్రం రూ.5వేలు ఇవ్వడం తగదని పేర్కొంటున్నారు. ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో బోధకులుగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో తమ కుటుంబాన్ని, కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో బోధించే బోధకులకు ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్ వరకు వేతనాలు చెల్లించ లేదని, గత ఆరు నెలలుగా వేతనాలు బకాయిలు ఉండడంతో



గిరిజన ఆశ్రమ పాఠశాల

కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని వాపోతున్నారు. గిరిజన పాఠశాలల్లో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేందుకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుస్తుల నుంచి అప్పులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి నెలకొందని వాపోయారు. మర్పల్లి గిరిజన పాఠశాలలో ఆరు మంది విద్యావలంటీర్లు ఉండగా ప్రతి నెల సకాలంలో వేతనాలు అందడం లేదని కొందరు విద్యావలంటీర్లు మానేసిన సంఘటనలు ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలకు వచ్చే ప్రతి అధికారికి వేతనాలు పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వాపోయారు. మరోవైపు ప్రభుత్వానికి తమ వేతనాలు పెంచాలని సమ్మెకు వెళుతున్న ప్రయత్నంలోనే ఇచ్చే కాస్తా వేతనాలు కూడా సకాలంలో అందకుంటే తమ పరిస్థితి ఏ విధంగా ఉందో ఉన్నతాధికారులు ఆలోచించాలని విద్యావలంటీర్లు వాపోతున్నారు. వేతనాలు సక్రమంగా చెల్లించకున్నా క్రమం తప్పకుండా ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యాబోధన చేస్తున్నా తమపై ప్రభుత్వం కనికరించడం లేదని విద్యావలంటీర్లు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచి పాత బకాయిలు చెల్లించాలని ఆశ్రమ పాఠశాల విద్యావలంటీర్లు పేర్కొంటున్నారు.



జీబ్రాలైన్స్‌ను పరిశీలిస్తున్న సీఐ

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

-సీఐ వెంకటరామయ్య

అనంతగిరి : వాహనదారులు జీబ్రాలైన్లు దాటితే కేసులు పెడతామని సీఐ వెంకట రామయ్య అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న జీబ్రా లైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రెడ్ సిగ్నల్ పడిన సమయంలో వాహనాలు జీబ్రాలైన్‌ను దాటకూడదన్నారు. పాదచారులు దాటేందుకు ఈ జీబ్రాలైన్లు ఉపయోగపడతాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

'క్రీడలు మానసికోల్లాసానికి దోహదం'



క్రికెట్ ఆడిన న్యాయవాదుల జట్లు

వికారాబాద్ రూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. శనివారం వికారాబాద్‌లోని న్యాయవాదులు రెండు జట్లుగా విడిపోయి క్రికెట్ ఆడారు. పట్టణంలోని శ్రీ అనంతపద్మనాభ కళాశాల మైదానంలో తలపడ్డారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన మొదటి జట్టు 12 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 105 పరుగులు చేయగా, రెండో జట్టు 105పరుగుల లక్ష్య చేదనలో 5వికెట్ల నష్టానికి 96పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు శుభప్రద్‌పటేల్, లక్ష్మణ్, అవుటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన జిల్లా పర్యవేక్షణ కమిటీ

ధారూరు : మండలంలోని ధారూరు కేజీబీవీ, నాగారం, తరిగోపుల, కెరెల్లి ఉన్నత పాఠశాలలను జిల్లా పర్యవేక్షణ కమిటీ పరిశీలించింది. శనివారం ఈ పాఠశాలల్లో కమిటీ పదో తరగతి ఎఫ్‌ఏ, ఎస్‌ఏ పరీక్షల ప్రగతి పత్రాలను, మూల్యాంకన పత్రాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ప్రధానోపాధ్యాయులకు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబుసింగ్. సెక్టోరల్ అధికారి జి.రవి, చంద్రప్ప, అశోక్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల తీరు మారడం లేదు

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పాండురంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పాండురంగారెడ్డి

నవాబుపేట : మండల సర్వసభ్య సమావేశాల్లో ఎన్నిసార్లు చెప్పినా అధికారుల తీరు మారడం లేదని ఎంపీపీ పాండురంగారెడ్డి అధికారులపై మండిపడ్డారు. శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కల్తీ కల్లు ఏరులై పారుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ఆర్టీసీ బస్సులు విద్యార్థుల కళాశాలలకు వెళ్లే సమయానికి నడపడం లేదని ఆరోపించారు. కాగా ఆర్టీసీకి సంబంధించిన అధికారులు సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నా పోలీసులు ఫిర్యాదు స్వీకరిచండం లేదని సర్పంచ్ భీమ్‌రెడ్డి, జడ్పీటీసీ రామిరెడ్డిలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్ల రక్షణ కోసం కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి సభకు తెలియజేశారు. ప్రతి నెల బయో మెట్రిక్ విధానాన్ని ఉపయోగించి లబ్ధిదారులు సరుకులు తీసుకునేలా ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని కోరారు. చిన్న పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అంగన్‌వాడీ సెంటర్లకు పంపే విధంగా ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. కద్చర్లలో అంగన్‌వాడీ కేంద్రం నడపడం లేదని గ్రామ సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కద్చర్ల అంగన్‌వాడీ సెంటర్ విషయంలో చర్యలు తీసుకుంటామని సీడీపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామిరెడ్డి, ఇంచార్జీ ఎంపీడీవో సత్తయ్య, వైస్ ఎంపీపీ సుజాత, మండల విద్యాధికారి గోపాల్, ఏఈలు లక్ష్మయ్య, రమణ ఈవోపీఆర్డీ అనిత పాల్గొన్నారు.

'స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి'

వికారాబాద్ అర్బన్ : విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద గురుకుల పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉజ్వల్‌రాజ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా ధన్నారం వివేకానంద గురుకుల పాఠశాలలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాలలో హోమాలు నిర్వహించి, విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వికారాబాద్ పట్టణంలో పేదవారికి భోజనం ప్యాకెట్లను అందజేశారు. అదే విధంగా ప్లాస్టిక్ అనర్థాలను వివరిస్తూ వారికి వ్యాపారులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జిల్లా విద్యాధికారి రేణుక

వికారాబాద్ రూరల్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాధికారి రేణుక, టీఆర్‌ఈఐఎస్ అకాడమి గైడెన్స్ అధికారి సీఎస్.ప్రసాద్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక సంఘం లక్ష్మిబాయి బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పట్టుదలతో చదువుకుంటే సాధించలేనిది ఏది లేదని గుర్తించాలన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,



మాట్లాడుతున్న అకాడమి గైడెన్స్ అధికారి ప్రసాద్

ఆటల్లో కూడా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శివరాంనగర్‌లో పర్యటించిన మునిసిపల్ బృందం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వీధుల శుభ్రత

వికారాబాద్ అర్బన్ : స్వచ్ఛ సర్వక్షణ్‌లో భాగంగా మునిసిపల్ అధికారులు నిత్యం పలు వార్డుల్లో తిరిగి వార్డులను శుభ్రపర్చడంతోపాటు వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివరాంనగర్, శివారెడ్డిపేట కాలనీలో వార్డు కౌన్సిలర్లతో కలిసి పర్యటించి కాలనీవాసులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరేచేసి ఇచ్చే విధానం వాటి ఉపయోగాలపై ప్రజలకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుకర్, నాయకులు నవీన్, మునిసిపల్ సిబ్బంది మోహన్, వెంకట్‌లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వికారాబాద్ అర్బన్ : వికారాబాద్ అలెవెస్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ చేతుల మీదుగా ఆ సంఘం నాయకులు ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సంఘం జిల్లా అధ్యక్షుడు ఏంఏ హలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఆరీఫ్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ నసీరొద్దీన్, కార్యదర్శులు నైమత్, యూనుస్, హదాయతుల్లా పాల్గొన్నారు.

రేంజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఎఫ్‌వో

ధారూరు : రేంజ్ కార్యాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా అటవీ అధికారి శ్రీలక్ష్మి తనిఖీ చేశారు. రేంజ్ పరిధిలో కొనసాగుతున్న కందకాల తవ్వకం పనుల గురించి రేంజ్ అధికారి వెంకటయ్యగౌడ్ ఆమెకు వివరించారు. దోర్నాల్, అల్లాపూర్ బీట్ పరిధిలో కందకాలను తవ్విస్తున్నామని, 90 కిలో మీటర్ల విస్తీర్ణంలో కందకాలు తవ్వే పనులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. కబ్జాకు గురైన అటవీ ప్రాంతానికి సంబంధించిన నక్షాను ఆమె పరిశీలించారు.


కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న మంత్రి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 1260 మందికి రూ.6కోట్ల 44 లక్షలు పంపిణీ
- మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళుతుందని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన 78 మంది లబ్ధిదారులకు రూ.52లక్షల 79వేల, 16ల చెక్కులను పంపిణీ చేశారు. తాండూరు నియోజకవర్గంలో 1260 మందికి రూ.6కోట్ల 44లక్షల చెక్కుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించినట్లు మంత్రి వివరించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలను స్థాపించి నాణ్యమైన విద్యనందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయ పంటలు సాగు చేయాలి

- నూనె తీసే యంత్రం ఏర్పాటు చేయిస్తాం
- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

ధారూరు: దేశంలో మరిచిపోయిన సంప్రదాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సయ్యద్ ఒమర్ జలీల్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ శివారులో శనివారం గ్రామీణ్‌మాల్ పౌండేషన్, సికింద్రాబాద్ రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన గ్రామోత్సవ్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాతకాలం నాటి తృణధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి, వాడకం తగ్గిపోయిందని ఆయన చెప్పారు. వీటి సాగుకు నాలుగు గ్రామాలను ఎంపిక చేసి ప్రోత్సాహించటం అభినందనీయమన్నారు. రైతులు ఇలాంటి పంటలను సాగు చేయటం వల్ల మంచి దిగుబడి లాభాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో మరిన్ని గ్రామాలలో ఇలాంటి పంటలను సాగు చేసేందుకు గ్రామీణ్‌మాల్ పౌండేషన్, రోటరీ క్లబ్‌లు కృషి చేయాలని సూచించారు. గోధుమగూడ, జైదుపల్లి, సర్పన్‌పల్లి, తరిగోపుల గ్రామాలలో నూనె గింజల పంటలను సాగు చేస్తున్న రైతుల కోసం ఈ ప్రాంతంలో ప్రభుత్వం నుంచి నూనె తీసే యంత్రాన్ని ఏర్పాటు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తృణ ధాన్యాలు, నూనెగింజలు ఉత్పత్తి చేసి వివిధ రకాల ఆహర పదార్థాలని, నూనెలను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తే ప్రజలకు ఆరోగ్యంతో పాటు రైతులకు ఆర్థికంగా లాభం చేకురుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం తృణధాన్యాలు, నూనెగింజల స్టాల్‌ను ఆయన పరిశీలించారు. స్టాల్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పంట ధాన్యాలను ఆయన పరిశీలించి వాటి గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ సికింద్రాబాద్ వారు గోధుమగూడ గ్రామానికి విరాళంగా ఇచ్చిన రెండు లక్షల రూపాయల


తృణధాన్యాలు, నూనెగింజల స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సయ్యద్ ఒమర్ జలీల్

విలువైన వాటర్‌ప్లాంట్ ఎంవోయూ పత్రాలను సర్పంచ్ స్వరూపకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవికుమార్, సంతోష, స్వరూప, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, శిశు సంక్షేమాధికారి జ్యోత్స్న శాస్త్రవేత్తలు రవికుమార్, సతీష్, గ్రామీణ్ మాల్ పౌండేషన్, రోటరీ క్లబ్ నిర్వాహకులు అబ్రహం, అనిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, తారాసింగ్, రవికుమార్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన కేంద్రం అధికారి సుధారాణి, స్థానిక నాయకులు తుకారాం, శివకుమార్, పి.నర్సింలు, రాందాస్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడేందుకు ముగ్గుల పోటీలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న రవిశంకర్

తాండూరు బృందం : సమాజంలో విలువలను కాపాడేది పత్రికా రంగమని, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి డిబెట్ కార్యక్రమాలు చూస్తుంటే మొహమాటం లేకుండా ప్రశ్నలు అడుగుతూ సరైన సమాధానాలు రాబడుతున్నారని, నిర్భయంగా వార్తలను ప్రచురించేది 'ఆంధ్రజ్యోతి దినపత్రిక' అని రవి శంకర్ చారిటేబల్ ట్రస్ట్ చైర్మన్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గల పోటీ స్పాన్సర్ పటేల్ రవిశంకర్ చెప్పారు. శనివారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని గంగోత్రి విద్యాలయంలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.....టేస్టీ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్ సేల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు వారి సంయుక్త సహకారంతో ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రసంగించారు. గత సంస్కృతి సాంప్రదాయాలను ముగ్గుల పోటీల ద్వారా నేటి తరానికి తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయమే కాకుండా తెలుగు సాంప్రదాయం కూడా ఉట్టి పడుతుందని అన్నారు. విశిష్ట అతిథి జయశ్రీ మాట్లాడుతూ ముగ్గుల పోటీ ఒకళ అని, ఆరోగ్యం ఆలోచన, సంస్కృతి ముగ్గుల పోటీల్లో ఇమిడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి గిరిష్ స్వామి, ఏబీఎన్ ప్రతినిధి సత్యం, తాండూరు పీసీ ఇన్‌చార్జ్ శ్రీనివాసాచారి, బీజేపీ జిల్లా నాయకులు బాలి శివకుమార్, గాండ్ల శాంత్‌కుమార్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు వివేక్, గంగోత్రి విద్యాలయం ప్రిన్సిపాల్ , వ్యాపారి మల్లేశం, న్యాయ నిర్ణేతలు గంగోత్రి విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మీ, శ్రీకర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సౌజన్య, విద్యావేత్త శ్రీదేవి, యాడ్స్ ప్రతినిధులు శివ, కాశప్ప, ఆంధ్రజ్యోతి ప్రతినిధులు ఆర్.నర్సింహులు, రాంరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాములు, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

2011 నుంచి పాల్గొంటున్నా..

- సి.ఉమ, ప్రథమ బహుమతి గ్రహీత

నేను 7ఏళ్లుగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నా. 2011 నుంచి ప్రతిసారి పాల్గొంటున్నా. ఈ సారి మొదటి బహుమతి ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషంగా ఉంది. రాష్ట్రస్థాయిలో పోటీ పడాలని ఆకాంక్ష.

సంతోషంగా ఉంది..

ఎ.మంజుల, ద్వితీయ, బహుమతి గ్రహీత

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రోత్సాహం బాగుంది. చాలా రోజులుగా నుంచి ప్రోత్సహిస్తున్నారు. నాలుగేళ్లుగా మా అమ్మనాన్న ప్రోత్సాహంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి వారి పోటీల్లో పాల్గొంటున్నారు. గతేడాది కూడా ప్రథమ బహుమతి పొందాను. ఈ సంవత్సరం ద్వితీయ బహుమతి అందుకోవడం సంతోషంగా ఉంది. మంజుల వికలాంగురాలైన్పటికీ ముగ్గులో వైవిద్య భరితాన్ని చూపించింది.

ప్రతిసారీ పాల్గొంటాను..

-సుజాత, తృతీయ, బహుమతి గ్రహీత

ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గల పోటీలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ముందుగా ఆంధ్రజ్యోతికి థ్యాంక్స్. కుటుంబ సభ్యులు ప్రోత్సాహంతోనే పాల్గొన్నాను. ఆంధ్రజ్యోతి ప్రతిఏటా మరవకుండా పోటీలు నిర్వహించి మహిళలకు ప్రోత్సహించేందుకు నిదర్శనమన్నారు. నాకు తృతీయ బహుమతి రూ.2వేల నగదు అందుకోవడం సంతోషంగా ఉంది.

సంక్రాంతి ముగ్గు వేసిన ముస్లిం విద్యార్థిని..

తాండూరు పట్టణంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రత్యేక చోటు చేసుకుంది. బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన మైనారిటీ విద్యార్థిని ఆఫ్రీన్ ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొని సంక్రాంతి ముగ్గును రంగురంగులతో వేసింది. ఈ ముగ్గు అందరినీ ఆకట్టుకుంది. ఆఫ్రీన్ ఇంటర్మీడియట్ చదువుతుంది. అదేవిధంగా తాండూరు మండల కోటబాస్పల్లి గ్రామానికి చెందిన వికలాంగ యువతి మంజుల పోటీలో పాల్గొని రెండో బహుమతి సాధించింది. మంజులకు ఒకే చేత్తోనే చక్కటి సంక్రాంతి ముగ్గును తీర్చిదిద్దింది. సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ముస్లిం మైనార్టీకి చెందిన ఆఫ్రీన్ ముగ్గు వేయడం అభినందిస్తూ పటేల్ రవిశంకర్ చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ రవి శంకర్‌జయశ్రీ దంపతులు ప్రత్యేకంగా పారితోషకాన్ని బహుమతిగా అందించారు.


ముస్లిం విద్యార్థిని వేసిన ముగ్గు పరిశీలన




ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సమీక్షలో పాల్గొన్న ఎస్టీ కమీషన్ సభ్యురాలు, అధికారులు

అత్యాచార బాధితులకు త్వరగా న్యాయం చేయాలి

ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

అత్యాచార బాధితులకు త్వరగా న్యాయం అందించాలని ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షలో ఎస్టీ అత్యాచార బాధితుల గురించి తెలుసుకున్నారు. అత్యాచారం బాధితులకు సత్వర న్యాయంతో పాటు పరిహారం అందేలా చూడాలని తెలిపారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. గిరిజన తండాలో తాగునీరు, రోడ్లు పారిశుధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలపై తండావాసులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగపరుచుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రఘునందనరావు మాట్లాడుతూ, జిల్లాలో 25 లక్షల జనాభ ఉండగా అందులో 1.38 లక్షల మంది ఎస్టీలు ఉన్నారన్నారు. జిల్లాలో 6 ప్రీ మెట్రిక్, 7 పోస్టు మెట్రిక్‌తో పాటు ఒక ఆశ్రమ పాఠశాల కొనసాగుతుందని చెప్పారు. 2016-17 సంవత్సరంలో పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, దుస్తులు, పుస్తకాలు, ప్రీ, పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశీ విద్యను ప్రోత్సహిస్తున్నామనీ, 2014-15 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 11 మంది అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గుడుంబా మానేసిన గిరిజన కుటుంబాలకు పునరావాసం కల్పిస్తున్నట్లు, ఇప్పటివరకు స్వయం ఉపాధి ద్వారా 134 మందికి రూ. 2.62 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ పథకాలను అందించడానికి జిల్లా యంత్రాంగం కృషిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ సందీప్ సాండిల్య, డీఆర్వో భవాని శంకర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మా ప్లాట్లు మాకు ఇప్పించండి

కలెక్టర్ రఘునందన్‌రావుకు వీవీఆర్ వెంచర్ బాధితుల వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

తమ ప్లాట్లు తమకు ఇప్పించేలా చూడాలని వీవీఆర్ వెంచర్ బాధితులు జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావును కోరారు. కొత్తూరు మండలం పరిధిలో వీవీ వెంచర్‌లో ఐదేళ్ల క్రితం ప్లాట్లను కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. వెంచర్ యజమాని రైతుల వద్ద భూమి కొనుగోలు చేసి వారికి పూర్తిస్థాయిలో డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రైతులు హద్దురాళ్లు తొలగించి దుక్కులు దున్ని పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. వెంచర్ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతడిపై కేసు నమోదై జైలుకు వెళ్లాడని వివరించారు. రూపాయి రూపాయి కూడబెట్టి ప్లాట్ కొన్న తమకు అన్యాయం జరిగిందని వివరించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నా.. ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఎస్‌పీవోపీ కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా ఎస్.జ్యోతి, కె. ఉమారాణి, కార్యదర్శిగా డి.మల్లేష్, కోశాధికారిగా రాజేశ్వరీ, ప్రధాన కార్యదర్శులుగా సంతోష్, జి. మనోహర్, సైదయ్య ఎన్నికయ్యారు.


జిల్లా కలెక్టరేట్ వద్ద బాధితులు

ఆహారభద్రత కార్డులు.. లేనట్టేనా?

- ‘ఆధార్’ ఉంటే చాలా?
- ఆహార భద్రత కార్డు అవసరం లేదా?
- మూడేళ్లుగా ఊరిస్తున్న సర్కార్
- నగదు బదిలీ యోచన?
- నిరాశలో వినియోగదారులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

తెలంగాణ సర్కార్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినా ఆహార భద్రత కార్డుల అడ్రస్సే లేకుండా పోయింది. ఇదిగో ఇస్తున్నాం.. అదిగో ఇస్తున్నాం అంటూ ఊరించిన సర్కార్ ఆ దిశగా దృష్టి సారించలేకపోవడంతో ఈసారికి ఆహార భద్రత కార్డులు లేనట్టేనని తేలిపోతోంది. దీంతో వినియోగదారులు ఆహార భద్రత కార్డులపై పెట్టుకున్న ఆశలు సన్నగిల్లిపోతున్నాయి.

‘సాధ్యమైనంత త్వరలో అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు ఇస్తాం’ ఇందుకు సంబంధించిన కసరత్తు వేగంగా జరుగుతోంది’ అని సర్కార్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రకటించింది. ఇప్పటికీ మూడున్నరేళ్లు గడచిపోతున్నా నేటికీ ఆహార భద్రత కార్డుల ఊసే లేదు. ఇటీవల రేషన్ బియ్యానికి నగదు బదిలీ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తేవడంతో ఆహార భద్రత కార్డులు ఇస్తారా? ఇవ్వరా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం ఆహార భద్రతకార్డులు 1112503 ఉన్నాయి. అందులో అంత్యోదయ కార్డులు 77938 ఉండగా అన్నపూర్ణ కార్డులు 175 ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 35,333 ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 30,295, జీహెచ్‌ఎంసీ పరిధిలో 5038 కార్డులు ఉన్నాయి. 919 రేషన్‌షాపుల ద్వారా లబ్ధిదారులకు 92,974 యూనిట్లను అందజేస్తున్నారు. అలాగే ఆహారభద్రత కార్డులు 482647 ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 302708 కార్డులు ఉండగా జీహెచ్ ఎంసీ పరిధిలో 179939 కార్డులున్నాయి. కార్డుదారులకు 16,32,677 యూనిట్లను అందజేస్తున్నారు. అన్నపూర్ణ కార్డులు కేవలం గ్రామీణ ప్రాంతంలోనే ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా 45 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 11033.167 మెట్రిక్ టన్నుల బియ్యం నెలకు అందజేస్తుంది. అందులో గ్రామీణ ప్రాంతంలో 7226.501 మెట్రిక్ టన్నులు కాగా జీహెచ్‌ఎంసీ పరిధిలో 3806.666 మెట్రిక్ టన్నులను అందిస్తుంది. ఆహార భద్రత కార్డుపై ఒకరికి 6 కిలోల చొప్పున రూపాయి ధరపై కుటుంబంలో ఎంత మంది ఉంటే అన్ని కిలోలను పంపిణీ చేస్తుంది. అన్నపూర్ణ ఆహార భద్రత కార్డుపై 10 కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారు. అంత్యోదయ ఆహార భద్రత కార్డుపై 35 కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో 588 రేషన్ షాపులు, మేడ్చల్ జిల్లాలోని 636 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెలా పేదలకు బియ్యం సరఫరా జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో దుకాణాల ద్వారా వీరికి ప్రతి నెలా అవసరమైన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తుంది. ఆహార భద్రత కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం సర్వే కూడా చేసింది. జిల్లాల విభజనకు ముందు ఆహార భద్రత కార్డుల స్లిప్‌లు పంపిణీ చేసింది. జిల్లాల విభజన తర్వాత జిల్లాల కోడ్ మారడంతో ఆహార భద్రత కార్డులను పంపిణీ చేయకుండా నిలిపివేశారు. జిల్లాలు ఏర్పడి ఏడాదిన్నరవుతున్నా నేటికీ ఆహార భద్రత కార్డులు పంపిణీ కాలేదు. ఏ సంక్షేమ పథకంలోనైనా లబ్ధిదారులకు ఎంపికకు ఆహార భద్రత కార్డులనే ప్రామాణికంగా తీసుకుంటుండంతో ఇటు కొత్త కార్డులు కాక, అటు పాతకార్డులు లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో మంది పేదలకు ఇప్పటికీ ఆహార భద్రత కార్డులు లేవు. కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు.

పనిచేయని పాత కార్డులు..

గత ప్రభుత్వం జారీచేసిన రేషన్ కార్డులు పనిచేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆహార భద్రత కార్డులను అందివ్వాలని నిర్ణయిం తీసుకుంది. ఆహార భద్రతకార్డులకు సంబంధించిన డూప్లికేట్ ధృవ పత్రాలను మొదట్లో అందజేశారు. దాని ప్రకారం రేషన్ స్లిప్‌లను ఇచ్చారు. తర్వాత నంబర్లను ఎంట్రీ చేసి ఆ నంబర్ల ప్రకారం రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం పాస్ విధానం ద్వారా రేషన్ సరుకులను అందజేస్తున్నారు. ఈ పాస్‌కు ఆధార్‌ను అనుసంధానం చేశారు. ఆధార్ ఉంటే చాలంటున్నారు. దీంతో కొత్తగా ఇవ్వాల్సిన ఆహార భద్రత కార్డులు ఇస్తారా? ఇవ్వరా అనే విషయం తెలిసిరావడం లేదు.

బియ్యం ఒక్కటే..!

గత ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా 9 సరుకులను పంపిణీ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెల నెలా కోత విధిస్తూ చివరకు ఒక్క బియ్యం మాత్రమే అందిస్తోంది. మొదట్లో చక్కెర, నూనె, గోధుమలు, కందిపప్పు, చింతపండు, ఉప్పు, తదితర వస్తువులు రేషన్ షాపుల్లోనే సబ్సిడీపై తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ఒక్కటిగా అన్ని సరుకులు బందయ్యాయి. పేదలు బియ్యం మినహా అన్ని సరుకులను బయట కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక ముందు బియ్యానికి కోత విధించి నగదు బదిలీ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల సరుకులను అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

కార్డుల రకాలు	రంగారెడ్డి	వికారాబాద్	మేడ్చల్	మొత్తం
ఆహార భద్రత కార్డులు	4,82,647	1,68,352	4,61,504	11,12,503
అంత్యోదయ ఆహార భద్రత కార్డులు	35333	24262	18343	77938
అన్నపూర్ణ ఆహార భద్రతకార్డులు	45	18	112	175
మొత్తం కార్డులు	5,18,025	1,92,632	4,79,959	11,90,616

మరుగుదొడ్లను త్వరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమ అమలు తీరుపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఎంపికచేసిన గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో చేపట్టిన పనులలో పురోగతి లేని మండల అధికారులపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తి చేసిన పనుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, కిచెన్‌షెడ్లు, పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిపై గ్రామాల వారీగా నివేదిక అంద జేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించని గుడుంబా తయారీదారులకు వెంటనే ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2013-14, 2014-15, 2015-16, సంవత్సరాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఆర్థిక సహాయం కోసం అందించిన రుణాలకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ సమర్పిచాలని ఆదేశించారు. 2016-17 సంవత్సరంలో విడుదల చేసిన రుణాలపై సమీక్షించారు. రాయితీపై అందించిన గొర్రెలను పోషించుకుంటున్నదీ.. లేనిది ఎంపీడీవో ప్రతి గ్రామాన్ని సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సీడీపీ ఎంపీ ల్యాండ్స్ నిధులతో చేపట్టిన పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 1, 2016 నుంచి డిసెంబర్ 31,2017 మధ్యకాలంలో మృతి చెందిన వారి వివరాలను (మరణించిన వ్యక్తి బ్యాంకు అకౌంట్, బ్యాంకు పేరు) గ్రామ పంచాయితీల వారీగా ఈ నెల 12 లోపు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రాజేశ్వర్, సీపీవో లలిత్‌కుమార్, డీపీవో పద్మజ, అదనపు పీడీ ఉమా రాణి, హౌసింగ్ అధికారి బలరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎవరి కోసం మృగవని జోన్

కాంగ్రెస్ పార్టీ నేత కార్తీక్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి)

ఎవరి ఆస్తుల విలువను పెంచేందుకు రంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను మృగవాణి జోన్‌గా ప్రక టించారని చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ నేత కార్తీక్‌రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో 111ను రద్దు చేస్తామని గతంలో చెప్పిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లాలోని మరిన్ని గ్రామాలను ఏకో సెన్సిటీవ్ జోన్ కిందకు తీసుకురావటంలో ఆంతర్య మేమిటని ప్రశ్నించారు. ఈ విషయమై శనివారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రంగారెడ్డి జిల్లా అన్నిరకాలుగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తి దెబ్బతింటుందని, సాధారణ నిర్మాణాలకూ స్థానిక ప్రజలు అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితులు నెల కొంటాయని ఆందోళన వ్యక్తంచేశారు. మృగవాణి ప్రాజెక్టు పై చిత్తశుద్ధి ఉంటే ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ఆందోళనలను ఉధృతం చేస్తామని, త్వరలో బహిరంగసభ ఏర్పాటుచేసి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేస్తామన్నారు.

‘ఆయుత ధర్మ దీక్ష’ ను విజయవంతం చేయాలి : తాహెర్ అలీ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని(ఓపీఎస్) పునరుద్దరించాలని కోరుతూ నేడు గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన ఆయుత ధర్మదీక్ష కార్యక్రమానికి ఉపాధ్యాయులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కంట్రీబ్యూటరీ పెన్షన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాహేర్ అలీ కోరారు. ఈ సందర్భంగా శనివారం కార్యనిర్వాహక వర్గంతో సమావేశమయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధా నాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అశోక్, దర్శన్‌గౌడ్, జిల్లా నాయకులు క్రిష్ణ, బషీర్, రాముశర్మ, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, మహేందర్, పరమేష్, బ్రహ్మాచారి, పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

చేవెళ్ల : మతిస్థిమితం లేని వ్యక్తిని పోలీసులు శనివారం తల్లిదండ్రులు అప్పగించారు. శంకర్‌పల్లి సీఐ శశాంక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మోకిల గ్రామంలో ఒక వ్యక్తి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం రాత్రి పోలీసులు ఆ వ్యక్తిని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, బాణాపూర్ గ్రామానికి చెందిన సాన బీమేష్‌గా గుర్తించారు. బీమేష్ మతిస్థిమితం సరిగ్గా లేక పోవడంతో మూడు రోజులుగా శంకర్‌పల్లి పరిసరాల్లో తిరుగుతున్నాడన్నారు. బీమేష్‌ను శనివారం ఉదయం పోలీసులు తండ్రి గడిలింగప్పకు అప్పగించడం జరిగిందని సీఐ శశాంక్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మతిస్థిమితం లేని వ్యక్తి తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

మంత్రి పరామర్శ

తాండూరు రూరల్: మండలంలోని మిట్ట బాస్పల్లి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డికి పితృవియోగం చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. మంత్రి వెంట మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాందాస్, రాంలింగారెడ్డి, నాయకులు మల్లప్ప, సర్పంచ్ షేక్ ఇస్మాయిల్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు

▸ మొదటి రోజు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీల నిర్వహణ

తాండూరు: స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), పటేల్ రవిశంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండురోజుల పాటు కొనసాగనున్న యువజనోత్సవాలను రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పటేల్ రవిశంకర్ ప్రారంభించారు. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో యువతి, యువకులు రాణించాలని అందుకు పటేల్ రవిశంకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులను మానసికోల్లాసానికి, నాయకత్వ లక్షణానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ముఖ్యవక్త కూరజయదేవ్ మాట్లాడుతూ యువత రకరకాల వ్యామోహంలో పడి క్రీడల్లో పాల్గొనడం లేదని, క్రీడలు నిర్వహించి వారిని ప్రోత్సహించాలని కోరారు. దేశం గర్వించదగ్గ ఆటగాళ్లు మనదేశంలో ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ కమాల్‌రెడ్డి, భాగ్ ప్రముఖ్ లక్ష్మికాంత్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌నాయక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కేశవరెడ్డి, గోపాల్, రాధాక్రిష్ణ, రవిశంకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి జయశ్రీ, జిల్లా బీజేపీ అధికారి ప్రతినిధి పటేల్ విజయ్‌కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి గాజుల వివేక్ తదితరులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన 800 మీటర్ల రన్‌లో శ్రీనివాస్, విజయ్‌కుమార్, మహిపాల్, సాయికుమార్, షార్ట్‌పుట్‌లో మోహన్‌కుమార్, గఫార్, ఎండీ అక్రమ్, డిస్కస్‌త్రోలో రవిరాథోడ్, విశాల్, బి.శివకుమార్ విజేతలుగా నిలిచారు.



ప్రసంగిస్తున్న రవిశంకర్

5కె రన్ ప్రారంభం..

యాలాల: ఏబీవీపీ ఆధ్వర్యంలో తాండూరులో ఏర్పాటు చేసిన యువజన ఉత్సవాల్లో భాగంగా శనివారం యాలాల మండలం లక్ష్మినారాయణపూర్ చౌరస్తాలోని వివేకానందుడి విగ్రహం వద్ద నుంచి 5కె రన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటేల్ రవిశంకర్ ప్రారంభించారు. లక్ష్మినారాయణపూర్ నుండి ప్రారంభమైన 5కె రన్ తాండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగింది. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు చిన్నారెడ్డి, కార్యదర్శి కమాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యాక్షుడు బాలేశ్వర్‌గుప్త, సంగెం హన్మంతు, యాలాల మాజీ సర్పంచ్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.


కరచాలనం చేస్తున్న రవిశంకర్

మొండి బకాయిదారులకు బంపర్ ఆఫర్

▸ ఎస్‌బీఐ(ఏడీబీ) బ్యాంకు అధికారుల విస్తృత ప్రచారం


వివరాలను తెలుపుతున్న బ్యాంకు అధికారులు

తాండూరు రూరల్: ఎస్‌బీఐ(ఏడీబీ) బ్రాంచ్‌లో రుణాలు పొంది బకాయి పడి కట్టే స్తోమత లేని మొండి బకాయిదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంకు మేనేజర్లు శనివారం మేనేజర్ జె.బి.నాయక్ ఆధ్వర్యంలో మొండి బకాయిదారులకు నోటీసులు అందజేశారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ ప్రవేశపెట్టిన వినూత్న పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రుణమాఫీలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె శేఖర్, మాజీ జడ్పీటీసీ సుందర్‌రాజ్, ఎల్మకన్నె సహకార సంఘం డైరెక్టర్ పెండ అబ్రహం, రైతు సంఘం అధ్యక్షులు ఆశన్న, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్షకు తరలిరావాలి

▸ టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షుడు ముసవీర్

బషీరాబాద్: ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన లోపభూయిష్టమైన సీపీఎస్ విధానాన్ని పాతర వేయడానికి ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే అయుత .దర్మ దీక్షను విజయవంతం చేయాలని బషీరాబాద్ టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండలాధ్యక్షుడు ఎండి.ముసవీర్ కోరారు. ఈ సందర్భంగా అయుత ధర్మదీక్ష ఫాస్టర్‌ను విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని, సీపీఎస్ విధానాన్ని తొలగించి ఉద్యోగులకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గుంతలమయంగా కాగ్నా బ్రిడ్జి.. ఇబ్బందుల్లో ప్రజలు

తాండూరు: అది రద్దీగా ఉండే రోడ్డు....ఈ రోడ్డు గుండా 24 గంటలపాటు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తాండూరు-కొడంగల్ రోడ్డు మార్గంలోని కాగ్నానది వంతెనపై ఈ రోడ్డు దుస్థితికి చేరుకుంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా గుంతలు పడి ద్విచక్ర వాహనదారులు గుంతలో గుండా వెళ్లి కిందపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి లారీలు, కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలు ఈ మార్గం గుండానే మహబూబ్‌నగర్, కర్నూలు ప్రాంతాలకు నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతలు పడటం వల్ల రాత్రి వాహనదారులు, పడరాని ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి బ్రిడ్జీపై పడిన గుంతలను మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు కూడా ప్రత్యేక చొరవ తీసుకుని గుంతలను పూడ్చి వాహనాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.


కాగ్నా బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు



తాండూరు: హైదరాబాద్ ఎన్‌టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో తాండూరుకు చెందిన రాష్ట్ర కార్యదర్శి కౌన్సిలర్ వినోద్‌జైన్ పాల్గొన్నారు. తాండూరులో పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ రాజుగౌడ్ ఆధ్వర్యంలో విజయవంతం చేస్తామని పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణకు వినోద్‌జైన్ తెలిపారు.

నేడు కందనెల్లిలో మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం

పెద్దేముల్: మండలంలోని కందనెల్లి గ్రామంలో ఆదివారం కందనెల్లి ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు రవీందర్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగరానికి చెందిన యశోధ కేర్, బసవతారకం, ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అపోలో, సెంచరీ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. శిబిరాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి ప్రారంభిస్తారని తెలిపారు.

తాండూరు: జనవరి 26న అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని జెండా పండగ జరపాలని ఆర్డీవో వేణుమాధవ్‌కు శనివారం దళితసంఘం, సీఐటీయూ, మాలమహానాడు నాయకులు వినతిపత్రం ఇచ్చారు.



గ్రంథాయం పరిశీలన


పరిశీలిస్తున్న శోభారాణి

తాండూరు: ప్రభుత్వ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శోభారాణి, మొగులప్ప, విద్యామౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఏఈ శ్రీనివాస్‌తో కలిసి శనివారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ మొదటి అంతస్థుతో పాటు గ్రంథాలయ భవన మరమ్మతులకు సిద్దం చేయాలని అధికారులను కోరారు. గ్రంథాలయం ముందు భాగంలో 12 వాణిజ్య దుకాణాల సముదాయం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆదేశించారు.

గడపగడపకు బీజేపీ


పథకాలపై వివరిస్తున్న నాయకులు

తాండూరు: పట్టణంలోని హమాలి బస్తీ, ఇందిరానగర్‌లో శనివారం పట్టణ బీజేపీ అధ్యక్షులు బంట్వారం భద్రేశ్వర్ ఆధ్వర్యంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజా సమస్యలపై చిత్త శుద్ధి లేదని అన్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి తుర్మామిడి బాల్‌రాజ్, కార్యదర్శి భాస్కర్, పరమేశ్వర్, కోశాధికారి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా భాస్కర్


నియామక పత్రాన్ని అందజేస్తున్న రమేశ్

తాండూరు రూరల్: మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జనగాం భాస్కర్‌ను నియమించారు. శనివారం నియామక పత్రాన్ని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఉత్తంచంద్ సమక్షంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎం.రమేష్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, సుధాకర్, మాజీకౌన్సిలర్ వెంకట్‌రాంనాయక్ ఉన్నారు


రెండవ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న మహాలక్ష్మి


మూడో బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న జయంతి


ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే


ముగ్గులు వేస్తున్న మహిళలు

ముత్యాల ముగ్గులకు
అపూర్వ స్పందన

పాల్గొన్న 101మంది
ఉత్సాహంగా సాగిన పోటీలు
రంగవల్లులమయమైన 'బ్రూక్‌బాండ్' ప్రాంగణం
బహుమతులు అందజేసిన ఎంపీ మల్లారెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డి

ఘట్‌కేసర్ : ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. బెస్ట్ పార్ట్‌నర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సేల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన లభించింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల కేంద్రంలోని బ్రూక్‌బాండ్ స్కూల్‌లో శనివారం ఈ పోటీలను నిర్వహించారు. ఉదయం 10 సుమారు 2గంటల పాటు ఈ పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్‌తోపాటు కీసర, మేడిపల్లి, శామీర్‌పేట్, మేడ్చల్, కాప్రా మండలాలనుంచి వచ్చి పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 101మంది మహిళలు ముగ్గులను వేశారు. పాఠశాల ప్రాంగణమంతా కూడా రంగురంగులల చుక్కల ముగ్గులతో ఆలంకరించారు. సంస్కృతీ, సంప్రదాయాలను గుర్తు చేస్తూ, సంకాంత్రి పండుగ ఉట్టి పడేలా అందంగా ముగ్గులను వేశారు. ఈపోటీల్లో జిల్లాలోని మేడిపల్లి మండలానికి చెందిన వి.విజయలక్ష్మీ ప్రథమ బహుమతి గెలుపొందారు. ఘట్‌కేసర్ మండలానికి చెందిన జి.మహాలక్ష్మీ ద్వితీయ బహుమతి, కీసర గ్రామానికి చెందిన పి.జయంతి తృతీయ బహుమతులు గెలుపొందారు. సాల్వేరు రమేష్ (బొట్టు) స్పాన్సరుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ. 5వేలు, రూ. 3వేలు, రూ. 2వేల చొప్పున బహుమతులను అందజేశారు. పలువురి మహిళలకు కన్సోలేషన్ బహుమతులకు కూడా అందజేశారు. చందుపట్లగూడకు చెందిన చందుపట్ల నర్సింహారెడ్డి, అదేవిదంగా శ్రీమతి మరాఠి మల్లమ్మల స్మారకార్థం సీహెచ్. రాజిరెడ్డి, ఎం.రవి పలువురికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. జడ్జీలుగా అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోతిలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచ్ అబ్బసాని యాదగిరి, అర్డీంవో హన్మంత్‌రెడ్డి, జిల్లా మహిళ శిశుసంక్షేమ అధికారి స్వరూపారాణి, ఎంపీడీవో అరుణ, తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి సునంద, సహకార సంఘం చైర్మన్ గొంగళ్ళ స్వామి, రాష్ట్ర విత్తన ధృవీకరణ అప్పిలేట్ అధారిటీ సభ్యుడు రేసు లక్ష్మారెడ్డి, బిక్కునాయక్, మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలి

వచ్చే ఏడాది నుంచి అన్ని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రతిఒక్కరు కష్టపడి చదువుకొని జీవితంలో రాణించడానికి కృషిచేయాలి. నేటి ఓటమే రేపటి విజయానికి నాంది కావాలి. అదిశగా మహిళలు కృషి చేస్తే సాధించలేనిది ఏమిలేదు.

మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి

ముగ్గులతో మహిళల్లో చైతన్యం

ముగ్గుల పోటీలు మహిళల్లో చైతన్యాన్ని పెంపొందిస్తాయి. సంక్రాంతితో పాటు వివిధ పండుగలకు ప్రతి ఇంటి ముందట ముగ్గులు వేస్తుంటారు. కాని అనేక మంది మహిళలు ఒక చోట చేరి ముగ్గులు వేయడం వల్ల పోటీతత్వం పెంపొందుతుందన్నారు.

- మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక

ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక. దేశంలో పెట్టుకున్న కట్టుబాట్లు అనాధిగా వస్తున్న సాంప్రదాయాలు మహిళలను చిన్నచూపు చూస్తున్నాయి. మహిళల కష్టసుఖాలు పంచుకోవడానికి మగవారు కృషిచేలి.

కలెక్టర్ ఎం. వీ రెడ్డి


గోల్డ్‌డ్రాప్ నూనె డబ్బాను అందజేస్తున్న డీలర్





గోల్డ్‌డ్రాప్, జెమిని టీ లోగోలు



ముగ్గుల పోటీలో ప్రసంగిస్తున్న ఎంపీ మల్లారెడ్డి


మొదటి బహుమతి సాధించిన విజయలక్ష్మికి బహుమతి అందజేస్తున్న ఎంపీ, కలెక్టర్


ముగ్గులు వేస్తున్న మహిళలు


రెండవ బహుమతి అందుకుంటున్న మహాలక్ష్మి



మూడో బహుమతి అందుకుంటున్న జయంతి


కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న రవి


స్పాన్సర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న ఉమ


ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న మంజుల


తృతీయ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న సుజాత


ముగ్గు వేస్తున్న ముస్లిం విద్యార్థిని

రంగుల హరివిల్లు

సంక్రాంతిని ముందే తెచ్చిన ఏబీఎన్-ఆంధ్రజ్యోతి

ప్రతి ముగ్గులో వైవిధ్యం...

ముగ్గుల్లో ఉట్టిపడిన సంస్కృతి, సాంప్రదాయాలు

తాండూరులో భారీ స్పందన



మంజులకు ద్వితీయ బహుమతి అందజేస్తున్న జయశ్రీ

ముఖ్య అతిథి పటేల్ రవిశంకర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకుంటున్న ఉమ


డిగ్‌సేల్ లోగోవేస్తున్న శృతి


గంగోత్రి విద్యాలయలో ముగ్గులు వేయడంలో నిమగ్నమైన మహిళలు, యువతులు, విద్యార్థినులు

తాండూరు బృందం : రంగు రంగుల రంగవల్లులు.. ఎటు చూసినా పండుగ వాతావరణం. ఆ మైదానమంతా ముత్యాల ముగ్గులతో పరుచుకుంది. 133 మంది పాల్గొని పోటీ పడి ముగ్గులు వేశారు. సంక్రాంతి శోభ అప్పుడే వచ్చిందా అన్నట్లు ముగ్గులు చూసిన వారికి అనిపించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డులోని గంగోత్రి విద్యాలయంలో ఆంధ్ర జ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు, టేస్టీ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సేల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు వారి సంయుక్త సహకారంతోముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. రెండు గంటలపాటు సాగిన ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో పల్లె, పండగ వాతావరణం తలపించింది. ఉత్సాహంగా మహిళలు, యువతులు, విద్యార్థులు పాల్గొని రంగురంగులతో ముత్యాల ముగ్గులు వేశారు. వైవిధ్య భరితంగా, ప్రతి ముగ్గులో ఏదో ఒక విశిష్టత ఉండేలా ముగ్గులను వేసి అలంకరించారు. ముగ్గులు పోటీకే కాదు సంస్కృతి సాంప్రదాయాన్ని తెలియజేశాయి. ప్రకృతి, సంక్రాంతి లక్ష్మీ, గొబ్బెమ్మలు, నవధాన్యాలు, ఉట్టిపడేలా ఈ సంక్రాంతి పండుగ వచ్చిందన్న రీతిలో మహిళలు వేసిన ముగ్గుల్లో కనిపించాయి. ఆడ పిల్లల భ్రూణహత్యలు, ఆడ పిల్లల ఆవశ్యకతను తెలుపుతూ రాధిక వేసిన ముగ్గు అందరినీ ఆకట్టుకుంది. తెలుగు సంస్కృతి, తెలుగు భాష తియ్యదనం వివరిస్తూ ముగ్గులు స్లోగన్స్ పెట్టారు. తాండూరు పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల నుండి మహిళలు, విద్యార్థులు తరలి వచ్చారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు పటేల్ రవి శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించారు. స్వర్గీయ వసంత పేరిట కందనెల్లి శ్రీనివాసాచారి స్పాన్సర్ చేసిన రూ.వెయ్యి, రూ.500లను కన్సోలేషన్ బహుమతిగా అందించారు. మరో కన్సోలేషన్ ప్రైజ్ మైనార్టీ విద్యార్థిని ఆఫ్రీన్‌కు పటేల్ రవిశంకర్ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పటేల్ రవిశంకర్, విశిష్ట అతిథి జయశ్రీ, ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి గిరిష్ స్వామి, ఏబీఎన్ ప్రతినిధి సత్యం, తాండూరు పీసీ ఇన్‌చార్జీ శ్రీనివాసాచారి, బీజేపీ జిల్లా నాయకులు బాలి శివకుమార్, గాండ్ల శాంత్ కుమార్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు వివేక్, గంగోత్రి విద్యాలయం ప్రిన్సిపాల్, వ్యాపారి మల్లేశం, న్యాయ నిర్ణేతలు గంగోత్రి విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మీ, శ్రీకర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సౌజన్య, విద్యావేత్త శ్రీదేవి, యాడ్స్ ప్రతినిధులు శివ, కాశప్ప, ఆంధ్రజ్యోతి ప్రతినిధులు ఆర్.నర్సింహులు, రాంరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాములు, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులపోటీలో న్యాయనిర్ణేతల నుంచి బహుమతి అందుకుంటున్న సుజాత




ముగ్గుల పోటీల విజేతలతో ముఖ్య అతిథి పటేల్ రవిశంకర్, విశిష్ట అతిథి జయశ్రీ


అమృతబిందు లోగో వేస్తున్న మాధవి


గోల్డ్‌డ్రాప్ లోగో వేస్తున్న కవిత


జెమినీ లోగో వేస్తున్న ప్రత్యూష

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?
1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్
సమాధానం: 2
వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?
1) 1 2) 2 3) 3 4) 4
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?
1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ
సమాధానం: 1
వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?
1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్
సమాధానం: 3
వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?
1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితోపాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?
1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు
సమాధానం: 1
వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?
1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)
సమాధానం: 3
వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?
1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు
సమాధానం: 2
వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?
1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో
సమాధానం: 1
వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?
1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు
సమాధానం: 2
వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాపులంటారు. గ్రాపుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?
1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్
సమాధానం: 1
వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

స్వయం ఉపాధి

అలోవేరా డ్రింక్



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం
ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
